ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
తెలుగు దిన పత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :163 బుధవారం ఏప్రిల్ 8 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఆ మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం...

# అవినీతి అక్రమాల చిట్టా





**-రాష్ట్రంలో ఎన్నో ఏసీబీ దాడులు అయినా మారని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ అధికారులు...?**

**- ప్రజాస్వామ్యంలో ఎంతో పటిష్టమైన రవాణా శాఖని వారి పరసంటెజిల కోసం అంగట్లో అమ్ముతున్న మిర్యాలగూడ రవాణా శాఖ అధికారులు...?**


**-నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో ఎజెంట్లదే హావా...? ఎజెంట్లు అంటే అక్కడ అధికారులకి సరదా మహా ప్రీతి...?**

**-ఎజెంట్లు ఎంత చెపితే అంత నడవాల్సిందే నేరుగా ఆన్లైన్ చేసుకొని వెళ్తే పనులు కాకపోగా కొయ్యో మొర్రో అంటూ ఎజెంట్ల దగ్గరికి పరిగెత్తించే అంతటి నీతి మంతులు -ఆ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారులు ...?**

**-ఏసీబీ దాడులు అన్ని చోట్ల జరుగుతున్నాయి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణాశాఖ కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు ద్రుష్టి సారించాలి అని పలువురు ఆగ్రహం వ్యక్తం**




(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా) రాష్ట్రంలో ఎన్నో ఏసీబీ దాడులు అయినా మారని మిర్యాల గూడ రవాణా శాఖ అధికారులు. ప్రజాస్వామ్యంలో ఎంతో పటిష్టమైన రవాణా శాఖని వారి పర సంటెజిల కోసం అంగట్లో అమ్ముతున్న మిర్యాల గూడ రవాణా శాఖ అది కారులు. మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో ఎజెంట్లదే హావ.ఎజెంట్లు అంటే అక్కడ అధికారులకి మహా ప్రీతి.ఎజెంట్లు ఎంత చెపితే అంత నడవాల్సిందే నేరుగా ఆన్లైన్ చేసుకొని వెళ్తే పనులు కాకపోగా కొయ్యో మొర్రో అంటూ ఎజెంట్ల దగ్గరికి పరిగెత్తించే అంతటి నీతి మంతులు ఆ కార్యాలయంలో అధికారులు.ఏసీబీ దాడులు అన్ని చోట్ల జరుగుతున్నా మిర్యాలగూడ రవాణాశాఖలో కార్యాలయంలో కూడా ద్రుష్టి సారించాలి అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. కాగితాలన్నీ సక్రమంగా ఉన్న పని జరగదు గాక జరగదు. అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతూ సామాన్యుడిని నరనరాన డబ్బులు గుంజుతూ అవినీతికి కేరాఫ్‌గా మారింది నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఉన్న రవాణా శాఖ కార్యాలయం ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక అధికారిని కలవాల్సి ఉంటుంది, ఎవరైనా అన్ని సరైన ధ్రువపత్రాలతో నేరుగా కార్యాలయానికి వెళ్తే వాళ్లకు కోర్రిలే తప్పువు. సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారే మీ బ్రోకర్ ఎవరు అతని పేరు కోడ్ రూపంలో దరఖాస్తు వెనుకభాగం వైపు రాయమని అడుగుతాడు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు పోతుంది. కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు..? మిర్యాలగూడ రవాణా శాఖ లో అసలు ఎందుకు ఇంత విచ్చలవిడి...? తనం ఎవరిచ్చిన స్వేచ్ఛ ప్రజలే ఎజెంట్లని ఫాలో అవుతున్నారు మేము చేయాలి అంటూ మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సమాధానం మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఇన్వెస్టిగేషన్లో భాగంగా తెలింది ఏమిటి అంటే మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఆ రేటులో అధికారులకి వాటాలు వీరికింత వారికింత అన్నచందంగా నడుస్తుంది అని జిల్లాలో గుసగుసలు అంతే కాదు ఇందులో రాష్ట్ర స్థాయి అధికారులకి సైతం వాటాలు వెళ్తాయి అని విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా జిల్లా అధికారులు అవినీతి నిరోధక నిఘా వ్యవస్థ మిర్యాలగూడ రవాణాశాఖ పై ద్రుష్టి సరించాలి అని పలువురు మిర్యాలగూడ ప్రజలు కోరుకుంటున్నారు...?(వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో






# దౌల్తాబాద్ లో.... సర్వేయర్ దందా

**-టీపానీలు తెప్పించాలంటే డబ్బులు కావాల్సిందే దౌల్తాబాద్ సర్వేయర్ దందా..**
**-ఆరోగ్యం బాగాలేదని పేరుతో నెలలు గడిచిన సర్వే చెయ్యని అధికారి**

మనప్రజాప్రతినిధి//దౌల్తాబాద్ ఏప్రిల్ 07):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలో సర్వేయర్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. భూమి సర్వే చేయించుకోవాలంటే ముందుగా "టీపానీలు" పేరుతో డబ్బులు ఇవ్వాల్సిందేనని రైతులు, బాధితులు ఆరోపిస్తున్నారు. అధికారికంగా పనులు చేయాల్సిన సర్వేయర్, ఆరోగ్యం సరిగా లేదని చెప్పుకుంటూ కార్యాలయానికి అరుదుగా హాజరవుతుండగా, తనకు అనుకూలంగా ఉన్న వారి పనులు మాత్రం కనుసైగల్లో పూర్తవుతున్నాయని స్థానికులు అంటున్నారు.మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు తమ భూముల సర్వే కోసం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొంతమంది మాత్రం డబ్బులు చెల్లించిన వెంటనే సర్వే పనులు పూర్తవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సర్వేయర్‌పై అవినీతి ఆరోపణలు మరింత బలపడుతున్నాయి."ఆరోగ్యం బాగోలేదు" అనే కారణంతో సాధారణ ప్రజల పనులు వాయిదా వేస్తూ, పరిచయస్తుల పనులు మాత్రం వేగంగా పూర్తి చేస్తున్నారని బాధితులు అంటున్నారు. ఈ వ్యవహారంపై అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులు సిద్ధమవుతున్నారు.మండలంలో భూమి సర్వేలు ఆలస్యమవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాలు, భూమి వివాదాలు, రిజిస్ట్రేషన్ పనులు నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సర్వేయర్ వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## భూభారతితో భూములకు భరోసా
## ఆర్డీఓ జయచంద్రరెడ్డి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఏప్రిల్ 07: మెదక్ జిల్లా, చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం 'భూభారతి – భూముల రీ సర్వే'పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి రెవెన్యూ అధికారులు హాజరై, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిజాం కాలం నాటి పాత సర్వే రికార్డులు శిథిలావస్థకు చేరడం వల్ల హద్దుల విషయంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక 'రోవర్' సిస్టమ్ ద్వారా డిజిటల్ రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా మ్యాపింగ్ చేయడం వల్ల భూమి ఎక్కడున్నా స్పష్టంగా గుర్తించవచ్చని, భవిష్యత్తులో భూ ఆక్రమణలు లేదా హద్దుల వివాదాలకు తావు ఉండదని స్పష్టం చేశారు. వాట్సాప్ లొకేషన్ తరహాలో రైతులు తమ భూమి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని వివరించారు. మొదటి దశలో జిల్లాలోని 24 గ్రామాలను ఎంపిక చేయగా, అందులో ఇబ్రహీంపూర్ కూడా ఒకటి కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి,గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,ఎంపీఓ విజయపాల్, జీపీఓ సైదయ్య, మండల సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

## కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 07 ఏప్రిల్:కందికట్కూరు ఉప మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు ,కాసుపాక కిషన్, చల్లసాగర్ పాల్గొన్నారు. ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని ఎనిమిది గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. కందికట్కూరు ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా కందికట్కూరు గ్రామానికి చెందిన వటకూరి నరేందర్ ను, వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట శ్రీకాంత్ రెడ్డి ని ప్రధాన కార్యదర్శిగా ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, కోశాధికారిని, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 19 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు శేషాద్రి గార్డెన్ దగ్గరలో ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ & పీజీ కళాశాలల యాజమాన్య సంఘంఅధ్యక్షుడిగా ఎన్నికైన జగన్ గౌడ్‌కు ఘన సత్కారం



మనప్రజాప్రతినిధి రాజన్నసిరిసిల్ల ఏప్రిల్, 07:శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ & పీజీ కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ గుగ్గిళ్ళ జగన్ గౌడ్ గారికి అఖిల భారత తెలంగాణ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు జూకంటి జగన్నాథం గారు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ గౌడ్ నాయకత్వంలో ప్రైవేట్ కళాశాలల సమస్యలు పరిష్కారం కావడమే కాకుండా, విద్యా రంగంలో మరిన్ని సానుకూల మార్పులు వస్తాయని ఆయన ఆకాంక్షించారు.జగన్ గౌడ్ కలిసిన వారిలో పలువురు ప్రముఖులు మరియు సంఘ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల శంకర్ గౌడ్పరకాల ప్రవీణ్ గౌడ్పరకాల రవీందర్ గౌడ్ద్యావనపల్లి రామకృష్ణమ్యాన రమేష్ఓరగంటి రామకృష్ణఈ సందర్భంగా జగన్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్





మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పల్లా కిరణ్ తల్లి 2వ వర్ధంతి ని పురస్కరించుకొని, నిరుపేద అనాధ బాలికలకు అండగా ఉండి, మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.స్థానిక ఖమ్మం నగరంలోలి ఎస్పీ ఆఫీస్ రోడ్డు నందు పల్లా కిరణ్ అమ్మ పల్లా సుశీల 2వ వర్ధంతినిలి పురస్కరించుకొని, సెయింట్ మేరీస్ అనాధ బాలికల హాస్టల్ లో నివసిస్తున్న సుమారు 100 మంది తల్లిదండ్రులు లేని నిరుపేద అనాధ బాలికలకు అండగా నిలబడి,లి బాలికలకు పరీక్షల సమయంలో ఇబ్బంది కలగకుండా పరీక్ష ప్యాడ్లు, బ్లూ పెన్స్, బ్లాక్ పెన్స్, రెడ్ పెన్స్, పెన్సిల్స్, జామెట్రీ కం బాక్స్, స్కేల్స్, ఎరేజర్స్, షార్నర్స్, పౌచులులి మరియు తదితర వస్తువులు అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్. అదే విధంగా వారికి స్వీట్ ప్యాకెట్స్ కూడా అందజేసి వారి ఆనందానికి కారుకులైనారు.ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ సైన్యం సభ్యులులి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు

## రైతుల కోసం కొట్లాడితే అరెస్టులా



మనప్రజాప్రతినిది//వికారాబాద్ జిల్లా : పరిగి ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల రైతుల భూములను తీసుకునే కుట్ర చేస్తున్న నేపథ్యంలో నేడు కళాపూర్ రాపోలు రైతులను పరామర్శించడానికి వారికి అండగా ఉంటాం అని చెప్పడానికి తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు వస్తున్న నేపథ్యంలో మంగళవారం రోజు మాజీ మంత్రులు హరీష్ రావుని సబితా ఇంద్రారెడ్డి ని హౌస్ అరెస్ట్ చేయడం వికారాబాద్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలను తెరాస పార్టీ నాయకులను ఎక్కడ పడితే అక్కడ అరెస్టుల పర్వం చేసిన ప్రభుత్వానికి ,పోలీసులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుక ఉండొద్ద అని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రశ్నించారు రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉంటాం అని, నోటిఫికేషన్ రద్దు చేసే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని నేడు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తో కలిసి ధరూర్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వెల్లడించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

# విరగకాసిన మామిడి చెట్టు



మనప్రజాప్రతినిధి//చేగుంట:చేగుంట మండల పరిధిలో.బోనాల కొండాపూర్లో విరగకాసిన మామిడి చెట్టుచేగుంట మండలంలోని బోనాల కొండాపూర్,గ్రామ శివారులోని వ్యవసాయ భావి వద్ద పొలంలో ఉన్న మామిడి చెట్టు ఇరగ కాసింది, చెట్టుకు ఉన్న ఆకుల కంటే మామిడి కాయలే ఎక్కువ గా ఉన్నాయి. గ్రామానికి చెందిన అంతమ్మగారి న ర్సింహా రెడ్డి(నాని)కి చెంది న వ్యవసాయ బావి దగ్గర పొలంలో ఉన్న మామిడి చెట్టు ఎన్నడు కాయని విదంగా ఈ సంవ త్సరం ఇంత ఎక్కువగా కాయడం ఎక్కడ ఎవరు చూడలేదని తెలిపారు.నర్సింహా రెడ్డి మాటలుడుతూ... ఈ సంవత్సరం ఎక్కడా చూసినా అంతంత మాత్రమే కాసిన మామిడి చెట్లు కొండాపూర్ వద్ద మాత్రం ఒక్క చెట్టు బాగా కాయడంఎంతో విశేషంగా కనిపించిందిఅని నర్సింహారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# అంతక్రియలకు ఆర్థిక సాయం



మనప్రజాప్రతినిధి//వికారాబాద్ జిల్లా పరిగి :బొంపల్లి గ్రామానికి చెందిన వెన్నచేటి రాములు తల్లి వెన్నచేటి నాగమ్మ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బొంపల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు వారి కుటుంబాని పరామర్శించి వారి అంత్యక్రియలకు 5000/.రూపాయలు ఆర్థిక సహాయం చెయడం జరిగింది గ్రామంలో మద్యతరగతి కుటుంబాలకు ఎప్పటికి బిజెపి అండగా ఉంటుంది అని బిజెపి కార్యకర్తలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ బిజెపి కార్యకర్తలు మరియు గ్రామ యువకులు ఇతర నాయకులు పాల్గొన్నాడం జరిగింది.

# మోడల్ బాలికల హాస్టల్లో
# ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 07:చేగుంట మండల పరిధిలోని వడియారం తెలంగాణ మోడల్ గర్ల్స్ హాస్టల్లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు హాస్టల్ ఇన్ ఛార్జ్ స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత : అభ్యర్థులు ఏఎన్ఎం కోర్సు లేదా బి.ఎస్సి నర్సింగ్ పూర్తి చేసి ఉండాలి.దరఖాస్తు విధానం: ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా హాస్టల్ కార్యాలయంలో సంప్రదించవచ్చు లేదా ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.చివరి తేదీ: దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 10 2026 ఆఖరి తేదీగా నిర్ణయించారు.అర్హత కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం హాస్టల్ వార్డెన్ స్వాతిని 6300981605 నంబర్లో సంప్రదించాలని ఆమె కోరారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి




మనప్రజప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 07: చేగుంట మండలం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో రోల్ మోడల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందాయిపేట పూర్వ విద్యార్థి డాక్టర్ ఎస్.పి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, విద్యార్థులు ఏకాగ్రతతో, ఓపికతో చదివినప్పుడే విద్యార్థులకు చదువు అర్థమవుతుందని వారు అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలలో తెలుగు మీడియం లో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించి, ఎమ్మెస్ సివిల్ సర్జన్ గాంధీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్నానని, మీరు కూడా కష్టపడి చదివితే నాకంటే మీరు ఉన్నత స్థాయిలో ఉంటారు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, సౌజన్య, స్వప్న, దామోదర్, శంకర్, సలీం, శ్రీనివాస్,రాములు, యాదగిరి బంగారయ్య పూర్వ విద్యార్థులు తాలూకా సాయిబాబా, సిద్ధిరాములు, చల్లా లక్ష్మణ్ చల్లా రామకృష్ణ,మోజా మిల్ తదితరులు పాల్గొనా

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

-రూ. 64.35 లక్షల విలువైన మత్తుపదార్థాలు స్వాధీనం
-చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్
-ఐదుగురు నిందితుల అరెస్టు.. టైల్స్ వ్యాపారంలో నష్టాలతో డ్రగ్స్ బాట
-టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించిన ఆపరేషన్ వివరాలు



హైదరాబాద్, ఏప్రిల్ 07 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల విక్రయాలకు వ్యతిరేకంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక గాలింపు చర్యల్లో భారీ విజయం లభించింది. నగరంలోని చిలకలగూడ, ఆదిభట్ల మరియు సనత్ నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో సుమారు రూ. 64.35 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. నగరంలో డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.పోలీసులు జరిపిన ఈ ఆపరేషన్‌లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలతో పాటు నిందితుల వద్ద ఉన్న రూ. 50,000 నగదును సీజ్ చేశారు. వీటితో పాటు డ్రగ్స్ రవాణాకు ఉపయోగిస్తున్న ఒక ద్విచక్ర వాహనం మరియు ఐదు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు రహస్యంగా మత్తుపదార్థాలను విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ మరియు లోకల్ పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి వీరిని పట్టుకున్నారు. నిందితుల నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించి ఉందనే కోణంలో ప్రస్తుతం లోతైన విచారణ జరుపుతున్నామని, ఈ గొలుసుకట్టులో ఉన్న మరికొందరిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీసీపీ స్పష్టం చేశారుంలో గౌరవప్రదమైన ఉద్యోగాలు చేసినవారేనని ప్రాథమిక విచారణలో తేలింది. ఆ తర్వాత వారంతా కలిసి టైల్స్ వ్యాపారాన్ని ప్రారంభించారని, అయితే అందులో భారీగా నష్టాలు రావడంతో సులభంగా డబ్బు

# న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు..




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సరిహద్దు రైతులు, పెద్దమనుషులు దౌర్జన్యం..పంచాయతీకి అని పిలిచి దాడి చేశారు: బాధితుడు నెల్లూరి రామ కృష్ణ ఆవేదన ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో గల రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ - వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. 30/12/2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31/12/2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. 26/03/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. 06.04.3026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.. నాకు అన్యాయం చేసేలా.. నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు.ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.. మా భూమి మేము ఎందుకు ఇస్తాము.. ఇది మా సొంత భూమి అని ఎస్సైకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. మంగళవారం రోజు అనగా ది. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలముడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటావ్గి వెంకన్న మళ్లీ మంగళవారం రోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్యపై ) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి





మనప్రజాప్రతినిధి// సూర్యపేట జిల్లా: రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి 46 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజుర్నగర్ రామస్వామి గుట్ట వద్ద అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. ఈ అడ్వాన్స్ సెంటర్ ను 40 కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని, టాటా అడ్వాన్స్ టెక్నాలజీ వారి సహకారంతో, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇందులో ప్రస్తుతం 172 మంది విద్యార్థులు వివిధ కోర్సులో శిక్షణ తీసుకుంటున్నారని, ఈ టెక్నాలజీ సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ, చదువుకున్న యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి వారు స్వతహాగా జీవించడానికి, ఉద్యోగం సంపాదించుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికి 2,000 చొప్పున స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని, ఆర్ ఓ ప్లాంట్, టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాలు 2,3 నెలలో పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే 14 కోట్ల రూపాయలతో ఐటిఐ భవనం కూడా నిర్మించడం జరుగుతుందని దీనిలో బేసిక్ శిక్షణ ఇస్తారని, అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ శిక్షణ ఇస్తారని, మంత్రి తెలిపారు తదుపరి మంత్రి నిర్మాణంలో ఉన్న ఐటీఐ భవనాన్ని సందర్శించి, భవన నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ప్రిన్సిపల్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాధికా, రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలిఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు. రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ. దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్, ఫార్మసిస్ట్ ఎస్.కే. ముదస్సర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో మూగబోయిన మైకులు

**-ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార హోరు**

**- 9న పోలింగ్‌కు సర్వం సిద్ధం**

**-మూడు వారాల రాజకీయ యజ్ఞానికి తెర..**

**-ఎల్డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ కూటముల మధ్య హోరాహోరీ పోరు**

**-వరుసగా మూడోసారి విజయంపై పినరయి విజయన్ ధీమా..**

**-మార్పు కోరుతున్న ప్రియాంక గాంధీ**



తిరువనంతపురం, ఏప్రిల్ 07 (మనప్రజాప్రతినిధి): కేరళ రాష్ట్రంలో గత మూడు వారాలుగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. సాయంత్రం 6 గంటలకు మైకులు మూగబోవడంతో రాజకీయ పార్టీల హోరాహోరీ ప్రచారానికి తెరపడింది. ప్రచారానికి చివరి రోజైన నేడు కేరళ వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రధాన పార్టీలైన ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మరియు ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, వేలాది మంది కార్యకర్తలు భారీ రోడ్ షోలు, ఊరేగింపులు మరియు డప్పు చప్పుళ్లతో రాష్ట్రవ్యాప్తంగా సందడి చేశారు. ప్రచారం ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఈ నెల 9న జరగనున్న పోలింగ్‌పై పడింది. అభ్యర్థులు ఇక ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించనున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని సుమారు 2.71 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమి ఈసారి చారిత్రక విజయాన్ని నమోదు చేయాలని పట్టుదలతో ఉంది. కేరళ రాజకీయ చరిత్రలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి అపూర్వమైన రికార్డు సృష్టించాలని విజయన్ భావిస్తున్నారు. తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తమను మళ్ళీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అధికార వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి, ఈసారి అధికారాన్ని చేజిక్కించుకుంటామని ఘంటాపథంగా చెబుతోంది. వయనాడ్ సహా పలు ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, కేరళలో మార్పు తథ్యమని పేర్కొన్నారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత యూడీఎఫ్‌కు అనుకూలంగా మారుతుందని, తాము సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగం, అవినీతి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. అదే సమయంలో, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కూడా ఈసారి కేరళలో తన ఉనికిని బలంగా చాటాలని ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఓటర్లను ఆకట్టుకునేందుకు బీజేపీ అగ్రనేతలు రంగంలోకి దిగారు. ఎన్నికల కమిషన్ పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రతా దళాలను మోహరించారు. మంగళవారం సాయంత్రం నుంచే మద్యం విక్రయాలపై నిషేధం విధించడంతో పాటు, ఇతర రాష్ట్రాల సరిహద్దుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. 9వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కేరళ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడమే కాకుండా, జాతీయ రాజకీయాల్లోనూ కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. కేరళ అసెంబ్లీ ఎన్నికల పోరులో త్రిముఖ పోటీ నెలకొన్నప్పటికీ, ప్రధానంగా ఎల్డీఎఫ్ మరియు యూడీఎఫ్ మధ్యే అసలైన సమరం సాగుతోంది. పినరయి విజయన్ తన పట్టును నిలబెట్టుకుంటారా లేక కాంగ్రెస్ పుంజుకుంటుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రచారంలో భాగంగా నాయకులు చేసిన విమర్శలు, ప్రతి విమర్శలు ఓటర్ల మనస్సును ఎంతవరకు గెలుచుకున్నాయో 9వ తేదీన తేలనుంది. శాంతియుత పోలింగ్ కోసం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కేరళ వ్యాప్తంగా ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకోవడంతో, ప్రజల తీర్పు ఎలా ఉంటుందనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ ఎన్నికలు కేరళలో సరికొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతాయా అన్నది వేచి చూడ

# కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీల' మోసం

**-కేరళ ప్రజలకు కల్వకుంట్ల కవిత బహిరంగ విజ్ఞప్తి**

**-తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్న కాంగ్రెస్..**

**-నిధుల మళ్లింపుపై ఆరోపణలు**



తిరువనంతపురం ఏప్రిల్ 07 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని, కేరళ ఓటర్లు ఆ పార్టీని నమ్మి మోసపోవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఆమె ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన కవిత, ఒక తెలంగాణ బిడ్డగా, అక్కడి ఆడపడుచుగా కేరళ ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో పర్యటించి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని కవిత మండిపడ్డారు. తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధమని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, కానీ అధికారంలోకి వచ్చాక కేవలం 'ఉచిత బస్సు' హామీని మాత్రమే నామమాత్రంగా అమలు చేస్తోందని విమర్శించారు. మిగిలిన ఐదున్నర గ్యారెంటీలు అటకెక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రజలకు అబద్ధపు వాగ్దానాలు చేస్తూ ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నేతల అసలు రంగును గుర్తించాలని ఆమె కోరారు. త్వరలోనే తాను సొంతంగా ఒక రాజకీయ పార్టీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు ఈ సందర్భంగా కవిత వెల్లడించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలైన మహిళలకు నెలకు రూ. 2,500 సాయం, యువతకు నిరుద్యోగ భృతి మరియు ఉద్యోగాల భర్తీ, రైతులకు బోనస్, పెన్షన్ల పెంపు వంటివి ఏవీ అమలుకు నోచుకోలేదని కవిత ఆరోపించారు. కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఇలాంటి మోసపూరిత హామీలు ఇస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని, అదే పరిస్థితి కేరళకు రాకూడదని ఆమె హెచ్చరించారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని విమర్శించారు. తెలంగాణలో రైతులు, సామాన్యులు తమ హక్కుల కోసం మళ్ళీ రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఒక 'ఏటీఎం'లా మారిందని కవిత అత్యంత ఘాటుగా ఆరోపించారు. తెలంగాణలో అవినీతి ద్వారా కూడబెట్టిన నిధులను కాంగ్రెస్ పార్టీ కేరళ ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సొమ్మును ఇతర రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇలాంటి అవినీతి పార్టీని కేరళ గడ్డపై అడుగుపెట్టనివ్వకూడదని ఓటర్లను కోరారు. పినరయి విజయన్ నేతృత్వంలో కేరళ సాధించిన అభివృద్ధిని కొనసాగించాలంటే ఎల్డీఎఫ్‌కే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పారదర్శకమైన పాలన అందించే ఎల్డీఎఫ్ కూటమి వైపే కేరళ ప్రజలు మొగ్గు చూపుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కవిత విడుదల చేసిన ఈ వీడియో కేరళ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రచారం ముగిసిన సమయాన ఒక తెలంగాణ నేత ఇలాంటి ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్న పథకాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న తరుణంలో, కవిత చేసిన వ్యాఖ్యలు మంటలకు ఆజ్యం పోసినట్లయ్యింది. తెలంగాణ నుంచి కేరళకు నిధులు మళ్లుతున్నాయన్న ఆమె ఆరోపణలపై కాంగ్రెస్ నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. ఏప్రిల్ 9న జరగనున్న పోలింగ్‌లో కేరళ ఓటర్లు ఎవరి తీర్పును నిక్షిప్తం చేస్తారో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. కవిత పిలుపు కేరళలోని తెలుగు ఓటర్లపై ఎంతవరకు ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.